# బీఆర్ఎస్ హ్యాట్రిక్ పక్కా..



ఖిల్లాఘణపురం: మ్యానిఫెస్టోను వివరిస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డి కూతురు ప్రత్యూష

- నియోజకవర్గ ప్రజలకు మరోసారి సేవ చేసే అవకాశం నిరంజన్‌రెడ్డికి కల్పించాలి
- మంత్రి సింగిరెడ్డి కూతురు డాక్టర్ ప్రత్యూష
- నియోజకవర్గంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

ఖిల్లాఘణపురం, నవంబర్ 3: రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కూతురు డాక్టర్ ప్రత్యూష అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పారెడ్డిపల్లి, షాపూర్‌లో ఎన్నికల ప్రచారాన్ని మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి చేశారు. ముందుగా ఆమెకు గ్రామాల ప్రజలు, మహిళలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటి ప్రచారంలో మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మంత్రి నిరంజన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని, నియోజకవర్గ ప్రజలకు మరోసారి సేవ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. వలసల ఖిల్లాను వ్యవసాయ ఖిల్లాగా మార్చిన ఘనత మంత్రి నిరంజన్‌రెడ్డిదేనన్నారు. రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందన్నారు. శుక్రవారం రాత్రి ఆమె షాపూర్‌లోనే పల్లెబస చేసి శనివారం ఉదయం ఇంటింటి ప్రచారం నిర్వహించనున్నారు. కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



వెంకటపూర్‌లో ప్రచారం చేస్తున్న మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి

**ప్రజల మద్దతు నిరంజనుడే వైపే..**

శ్రీరంగాపురం, నవంబర్ 3: మాయమాటలు చెప్పేవాళ్లని దగ్గరకు రానిచ్చే పరిస్థితి లేదని, ప్రజల కోసం అనునిత్యం శ్రమించే వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వెంటే మేమంతా ఉంటామని ప్రజలందరూ ముక్తకంఠంతో చెబుతున్నారని మంత్రి సతీమణి సింగిరెడ్డి వాసంతి, కూతురు తేజశ్రీ అన్నారు. అంతకుముందు గురువారం రాత్రి శ్రీరంగాపూర్ మండలం శేరుపల్లిలో పల్లెనిద్ర చేసి గ్రామస్తులతో చర్చించారు. శుక్రవారం ఉదయం శేరుపల్లి, వెంకటాపురంలో స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం చేశారు. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్న మంత్రి నిరంజన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో మధులత, జ్యోతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకటస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు జగన్నాథంనాయుడు, నాయకులు పృథ్వీరాజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అభివృద్ధి చేసినవారికి అండగా నిలుద్దాం**

పెద్దమండడి, నవంబర్ 3: నియోజకవర్గంలోపాటు పెద్దమండడి మండలంలోని అన్నివిధాలుగా అభివృద్ధి చేసిన వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి అండగా నిలవాలని రైతుబంధు సమితి మండలాధ్యక్షులు రాజాప్రకాశ్ రెడ్డి, మాజీ ఎంపీపీ మన్నెపురెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని జంగమయ్యపల్లి, బలిజపల్లిలో బీఆర్ఎస్ గ్రామనాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి వనపర్తి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశారని, అలాంటి నాయకుడికి మనందరం అండగా నిలిచి ఎన్నికల్లో గతంలో కంటే ఎక్కువ మెజార్టీ అందించాలని కోరారు. నిరంజన్‌రెడ్డి ప్రతి గ్రామంలో పల్లెనిద్ర కార్యక్రమాలు చేపట్టి స్వయాన ప్రజల దగ్గరికెళ్లి సమస్యలు తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించిన నాయకుడన్నారు. కావున ప్రజలు కాంగ్రెస్ పార్టీనాయకులు చెప్పే మాయమాటలకు మోసపోవద్దని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జంగమయ్యపల్లి సర్పంచ్ సతీశ్, ఎంపీటీసీ గిరమ్మ, ఉపసర్పంచ్ నాగేశ్, బీఆర్ఎస్ నాయకులు శశివర్ధన్‌రెడ్డి, కొండలు, సంజీవరెడ్డి, సత్యం, రాజు, జానకిరాములు, చెన్నారెడ్డి, కొమ్ము చెన్నయ్య పాల్గొన్నారు.

**బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం**

గోపాల్‌పేట, నవంబర్ 3: గోపాల్‌పేట, రేవల్లి, ఏదుల మండలాల్లోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజాసంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, వనపర్తి జిల్లాను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తున్న వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని మరోమారు భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చెన్నారంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో సర్పంచ్ రమేశ్, మాజీ ఎంపీటీసీ స్వామిరెడ్డి, నాయకులు సత్తార్, రవీందర్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, చిన్నబీరయ్య, రాములు, వెంకటయ్య, వెంకటరమణ, నిరంజన్, కర్ణాకర్, కుర్మయ్య, శ్రీనివాస్, బిచ్చయ్య, మద్దిలేటి, నాగేంద్రం, మహేశ్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



జంగమయ్యపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



చెన్నారంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## చిన్నారెడ్డికి చేతకాదు..

- అసత్య ఆరోపణలు ఉపసంహరించుకోవాలి
- రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి

# పనిచేసే మంత్రిపై నిందలా?



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దమండడి, నవంబర్ 3: కాంగ్రెస్ వనపర్తి అభ్యర్థి చిన్నారెడ్డి గతంలో ఎన్నికల్లో గెలిచి పనిచేయడం చేతకాక.. పనిచేసే నాయకుడు.. నిరంతరం జనంలో ఉండి ప్రజలకు కావాల్సిన అన్ని పనులు చేసుకుంటూ వస్తున్న మా నాయకుడు బీఆర్ఎస్ అభ్యర్థి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిపై నిందలు వేయడం సిగ్గుచేటని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, అడ్డాకుల జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి, పెద్దమండడి జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం మండలంలోని వెల్టూరులో వారు మండలంలోని బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పడ్డ నాటినుంచి 10ఏండ్లుగా రాష్ట్రంలో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అందులో భాగంగానే పెద్దమండడి మండలంలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. నిరంతరం ప్రజలకు ఏం కావాలో ఏం చేయాలో అనే తపనలో ఉన్నటువంటి మంత్రి నిరంజన్‌రెడ్డిపై చిన్నారెడ్డి లేనిపోని వ్యక్తిగత ఆరోపణలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రతి ఎన్నికలకు ముందు ఇలాంటి ఆరోపణలు చేయడం తప్పా.. ఆయన చేసిన అభివృద్ధి ఏందో ప్రజలకు చెప్పలేక చేసేవారిపై నిందలు వేయడం మానుకోవాలని హెచ్చరించారు. మీరు చేసిన అసత్య ఆరోపణలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 2014కంటే ముందు మీరు మీ ప్రభుత్వంలో ప్రజలకు ఏం పనులు చేశారో చెప్పాలన్నారు. మీ ప్రభుత్వంలో ఏ ఒక్క వర్గానికైనా న్యాయం చేశారని దయ్యబట్టారు. మీరు చేసిన గొప్ప పనుల్లో ఒక్కటి చెప్పండి చూద్దామన్నారు. గతంలో మీరు మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉండి పెద్దమండడి మండలంలో ఏ ఒక్క చెరువుకైనా నీళ్లు తీసుకొచ్చావా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ ఏదైనా మాట ఇచ్చారు అంటే అది ఖచ్చితంగా నెరవేర్చి తీరుతాడని వారు తెలిపారు. మీలాగా సాధ్యం కానీ ఆరు గ్యారెంటీలు అని చెప్పుకొంటున్న కాంగ్రెస్ పార్టీ పక్క రాష్ట్రంలో మీ పాలన ఎలా ఉందో ఒకసారి మీరే వెళ్లి చూసిరావాలని ఎద్దేవా చేశారు. కర్ణాటకలో కరెంటు లేకనే పంటలు ఎండుతున్నా.. పట్టించుకోని కాంగ్రెస్ ఢిల్లీ నాయకులు ఇక్కడ ఏదో మేము ఉద్ధరిస్తామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు.

**నీ టికెట్‌కే కాళ్లు, వేళ్లు పట్టుకున్నావ్**

చిన్నారెడ్డి నీ టికెట్ కోసమే నెల రోజులు ఢిల్లీలో ఉండి కాళ్లు, వేళ్లు పట్టుకొని టికెట్ తెచ్చుకున్నావని.. నువ్వు గొప్ప నాయకుడివే అయితే ప్రజలకు మంచిచేసిన వాడివే అయితే మొదటి లిస్టులోనే నీ పేరు వచ్చేదన్నారు. మంత్రి సింగిరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మంత్రిపై అసత్య ఆరోపణలు.. భూ కబ్జాలు అని మాట్లాడుతున్న నువ్వు నిరూపిస్తావా.. నువ్వు ఎక్కడికి రమ్మన్నా.. మా నాయకుడి తరఫున మేము వస్తామని.. నువ్వు సిద్ధంగా ఉన్నావా అని సవాల్ విసిరారు. వ్యక్తిగత ఆరోపణలు మానకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మీరు ఎకరాకైనా సాగునీరు ఇచ్చానని చెబితే మేము రాజకీయాల నుంచి తప్పుకుంటామన్నారు.

**నిరంజనన్న చేసిన అభివృద్ధిని చెప్పి ఓట్లడుగుతాం..**

వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి వనపర్తి నియోజకవర్గంతోపాటు పెద్దమండడి మండలానికి చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పి తాము ఓట్లడుగుతామన్నారు. 2014 ఎన్నికల్లో స్వల్ప ఓట్లతో ఓడిపోయినా.. సీఎం కేసీఆర్ నిరంజన్‌రెడ్డికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి పదవి ఇచ్చి ఆయన సేవలను రాష్ట్రంలో ఉపయోగించుకున్నారని తెలిపారు. వనపర్తి నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ సహకారంతో లక్ష ఎకరాలకు సాగునీరు తీసుకొచ్చిన ఘనత సింగిరెడ్డికి దక్కిందన్నారు. పల్లెనిద్రలో ప్రజలకు ఏం కావాలో స్వయంగా ప్రజల దగ్గరికెళ్లి తెలుసుకొని పనిచేశారన్నారు. పెద్దమండడి మండలం నుంచి పెద్దఎత్తున మెజార్టీ అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వేణుయాదవ్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు రాజాప్రకాశ్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీ



పెబ్బేరులో వాహనాలను తనిఖీ చేస్తున్న కేంద్ర పోలీసు బలగాలు

పెబ్బేరు, నవంబర్ 3: శాసనసభ ఎన్నికల నేపథ్యంలో పెబ్బేరు మండలంలో వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కావడంతో ఎన్నికల హడావిడి పుంజుకున్నది. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకుగానూ అధికార యంత్రాంగం పలు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అక్రమంగా డబ్బు తరలకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నది. పెబ్బేరు పట్టణంలోని కొల్లాపూర్ చౌరస్తాలో, 44వ నెంబరు జాతీయ రహదారిపై రంగాపురం వద్ద పోలీసు చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. తాజాగా, శుక్రవారం నుంచి కేంద్ర పోలీసు బలగాలు స్వయంగా వాహనాలను తనిఖీ చేశారు. ఆధారాల్లేని డబ్బును తరలించొద్దని ఈ సందర్భంగా స్థానిక ఎస్సై జగదీశ్వర్ తెలిపారు.

**ఖిల్లాలో నకిలీనోటు కలకలం**

ఖిల్లాఘణపురం, నవంబర్ 3: మండల కేంద్రంలో శుక్రవారం రూ.500 నకిలీ నోటు కలకలం రేపింది. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇలా నకిలీ నోటు దర్శనమివ్వడంతో ప్రజలు అవాక్కవుతున్నారు. ప్రజలను డబ్బుతో ప్రలోభపెట్టేందుకు ఈ నోట్లను ఉపయోగిస్తున్నారా లేదా అనేది తెలియడంలేదు. ఈ ఏదిఏమైనా మండల కేంద్రంలో నకిలీ నోటు దర్శనమివ్వడంతో ప్రజలు అప్రమత్తమై తమ వద్ద ఉన్న డబ్బులను కూడా చెక్ చేసుకుంటున్నారు.

**ఖిల్లాఘణపురం మండలంలో..**

ఖిల్లాఘణపురం, నవంబర్ 3: మండలంలోని సోలీపూర్‌లో శుక్రవారం ఎస్సై శ్రీహరి వాహనాలను తనిఖీలు చేపట్టారు. ఎన్నికల నిబంధనల మేరకు మద్యం, డబ్బు ఇతరత్రా వాటి సరఫరా అరికట్టేందుకు కేంద్ర సాయుధ బలగాలతో కలిసి వాహనాలు తనిఖీ చేసినట్టు ఆయన చెప్పారు. ఎవరైన మద్యం, డబ్బు తరలిస్తే వాటిని సీజ్ చేయనున్నట్టు పేర్కొన్నారు. రూ.50వేల కంటే ఎక్కువ డబ్బు మీవెంట ఉంటే వాటికి ఆధారాలు చూపించాలని మండల ప్రజలకు సూచించారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.